



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 23 ఫిబ్రవరి 2025 పేజీలు : 04


# అభివృద్ధి ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

- వైసీపీ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకపోవడంతో జగన్‌కు మతిభ్రమించింది.
- రొద్దం పెద్దచెరువులో చేపపిల్లల్ని వదులుతున్న మంత్రి సవిత.



చెరువులో చేప పిల్లలను వదులుతున్న మంత్రి సవిత

**రొద్దం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.**
వైసిపి పార్టీకి ప్రతిపక్ష హోదా లేకపోవడంతో జగన్ కు మతిభ్రమించి ఇష్టరాజ్యంగా మాట్లాడుతున్నారని వైసిపి పాలనలో రైతులు పండించిన పంట కంటే గంజాయి అధికంగా పండించారని మంత్రి మంత్రి సవిత జగన్మోహన్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేసింది ఈ సందర్భంగా రొద్దం పెద్ద చెరువులో శనివారం మంత్రి సవిత లక్ష చేప పిల్లలను వదిలింది మంత్రి సవిత మాట్లాడుతూ నియోజకవర్గంలోని రొద్దం పెద్ద చెరువు పెద్దది కావడంతో లక్ష చేప పిల్లలను ఈ దినం వదలడం చాలా సంతోషకరమని తద్వారా చేపల సొసైటీకి గ్రామ రైతులకు ఎంతో ఉపయోగ పడుతుందని తెలియజేసింది భారతదేశ వ్యాప్తంగా చేపల ఉత్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రొయ్యల పెంపకంలో 70 శాతం ఆంధ్ర రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతుంది 50 సంవత్సరాలకే మత్స్యకారులకు పెన్షన్లు ఇస్తున్నామని రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎల్లవేళలా రైతులకు రాష్ట్రానికి మహిళలకు యువతకు అన్ని రకాల చేయూత అందించాలన్న తపనతో ఎంతో శ్రమిస్తున్నారని తెలియజేసింది గ్రామస్తులు మరువ శిథిలావస్థలో ఉందని వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులను గ్రామ ప్రజలను ఆదుకోవాలని తెలియజేయడంతో మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపాదనలో తయారు చేశామని తొందర్లోనే మరమ్మతులు చేపడతామని తెలియజేయడంతో రైతులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు మండల అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబుది ప్రజా ప్రభుత్వం

పుట్టపర్తి ప్రజా గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది ప్రజా ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 మాసాలలోని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగిస్తుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసం జరగడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ఆర్థిక లోటు బడ్జెట్ తో ముందుకు సాగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షకుడు కావడంవల్ల రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ఈ రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ,పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకుంటే రాష్ట్రం కొంత వరకు మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులకు హంద్రీనీవా ద్వారా కృష్ణాజిలాలు తీసుకొచ్చి నింపితే ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని వెల్లడించారు. ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. వీటిని సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారినీ ఒప్పించి ప్రభుత్వం ద్వారా సాధిస్తానని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యలపై ప్రతి శనివారం నియోజకవర్గం ప్రజా గ్రీవెన్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ గ్రీవెన్స్‌ను సద్వినియం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ గ్రీవెన్స్ లో ప్రజల నుంచి ఎక్కువగా భూమి వివాదాలు, భూ సమస్యలు, త్రాగునీటి సమస్య, రోడ్లు, నూతన పింఛన్లు, రేషన్ కార్డులు, నూతన గృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేని ప్రజలు కోరారు. భూ సమస్యలపై 45, నీటి సమస్యపై 38, పింఛన్లు 18, సిసి రోడ్లు 22 తారు రోడ్లు 08, నూతన గృహాలు కావాలని 24 మంది ,ఇతర వాటిపై 24 అర్జీలు ప్రజల నుంచి ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుక్క పట్నం కొత్తచెరువు, పుట్టపర్తి మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పిఆర్ ఆర్డబ్ల్యూఎస్, హెల్త్, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ ,ఇతర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ పార్కులేషన్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



వాటర్ షెడ్ పార్కులేషన్ ట్యాంక్ ప్రారంభోత్సవంలో రిబ్బన్ కటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం రూరల్ జనవరి 22 ప్రభాతవార్త**
మండల పరిధిలోని గోళ్ళ గ్రామంలో వాటర్ షెడ్ పథకం ద్వారా నిర్మించిన పర్కులేషన్ ట్యాంక్ ను స్థానిక సర్పంచ్ కవితా బొజ్జన్న, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, పార్టీ నాయకులు, వాటర్ షెడ్ అధికారులతో కలసి శనివారం రోజున ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ వాటర్ షెడ్ ద్వారా రైతులు తమ పంట పొలాల్లో నీటిని నిలువ చేసుకునేందుకు ఫారంపాండ్లు, పర్కులేషన్ ట్యాంక్ లు నిర్మించుకుని వర్షపు నీటిని నిలువ చేసుకోవడం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని తద్వారా ఉద్యాన పంటలకు మరింత అనుకూలంగా ఉంటుందని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ చైర్మన్ టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు షెడ్యూల్ ప్రకారం గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు

- తప్పుడు ప్రచారం నమ్మొద్దు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**
ఆదివారం జరగబోయే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యదాతథంగా జరుగుతాయని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఏపిపిఎస్, గ్రూప్-2 మెయిన్స్ వాయిదా అంటూ సోషల్ మీడియాలో జరుగుతోన్న తప్పుడు ప్రచారం నమ్మొద్దని ఏపిపిఎస్‌సి నుండి అందిన సమాచారం మేరకు గ్రూప్-2 పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యదాతథంగా జరుగుతాయని తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్-2 జరుగుతుందని కమీషన్ తెలిపిందన్నారు. అభ్యర్థులు 15 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా ప్రశాంతంగా పరీక్ష వ్రాయాలని ఆయన తెలియచేశారు.


పుస్తకాలు మోసే వయస్సులో గర్భం దాల్చే పరిస్థితులు

సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన తీసుకరావడమే మా లక్ష్యం

4>>


# సాంప్రదాయ వ్యవసాయానికి సాంకేతికత అవసరం

- రైతుకు సాగు సులభతరం, లాభదాయకం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- రైతు బడి అగ్రి ఎక్స్‌పోలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాప్తాడు సమీపంలో రైతు బడి అగ్రి ఎక్స్ షోకు మంచి స్పందన
- స్వేదం చిందిస్తున్న రైతుకు ప్రభుత్వం అండగా ఉంది.. పరిటాల శ్రీరామ్
- డ్రిప్పులు, స్ప్రింక్లర్ల సబ్సిడిపై త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తాం.. కాలవ
- గాల్లో తిరిగిన జగన్‌కు ఇప్పుడు రైతులు గుర్తుకొచ్చారా.. మంత్రి సవిత





కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు ప్రజా ప్రతినిధులు, కార్యక్రమంలోని దృశ్యాలు




**రాప్తాడు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**
సాంప్రదాయ వ్యవసాయానికి సాంకేతికత జోడించి అధిక దిగుబడులు, రైతులకు లాభం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు సమీపంలో రైతుబడి సంస్థ నిర్వహించిన ఈ ప్రదర్శనలో సుమారుగా 300 కంపెనీల వరకు తరలివచ్చి 700 అత్యాధునిక వ్యవసాయ పరికరాలను ఇక్కడ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఆధునిక పద్దతిలో వ్యవసాయం ఎలా చేయాలి..? ఏ సమయంలో ఎలాంటి ఎరువులు వాడాలి, ఇలాంటి అనేక అంశాలను వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సవితతోపాటు ఎమ్మెల్యే పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, పల్లె సింధూరరెడ్డి, అమిలినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఇతర నాయకులు హాజరయ్యారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు కూడా ఈ కార్యక్రమానికి వచ్చి ఎక్స్‌షోను తలికించారు. రాప్తాడు నియోజకవర్గం నుంచే కాకుండా అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి రైతులు తరలివచ్చి ఈ వ్యవసాయ ప్రదర్శనను తిలకించారు.

**ఆధునిక పద్దతులపై రైతులకు అవగాహన అవసరం : పరిటాల సునీత**
గతంలో జాకీ పరిశ్రమ ఏర్పాటు చేసిన చోట, అగ్రి ఎక్స్ పో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాప్తాడు ప్రాంతంలో ఈ ప్రదర్శన నిర్వహించినందుకు రైతబడి వ్యవస్థాపకులు రాజేంద్రరెడ్డిని ఆమె అభినందించారు. ఇక్కడ రెండు రోజులపాటు ప్రదర్శన ఉంటుందని ప్రతి ఒక్క రైతు ఈ ప్రదర్శనను తిలకించి ఆధునిక వ్యవసాయ పద్దతుల గురించి తెలుసుకోవాలన్నారు.

**వ్యవసాయంలో వస్తున్న మార్పులను రైతులు గమనించాలి : పరిటాల శ్రీరామ్**
ఒకప్పుడు సాంప్రదాయ పద్దతులతో వ్యవసాయం చేసి రైతులు లాభాలు చూశారని, అయితే ప్రస్తుతం రైతులు చాలా వరకు నష్టాలు చూస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారడానికి యాంత్రీకరణ, ఆధునిక పద్దతులు చాలా అవసరం అన్నారు. ఒకప్పుడు ఎడ్లతో వ్యవసాయం చేసేవారు ట్రాక్టర్ వరకు వచ్చారని అన్నారు. బోర్లు, బావుల ద్వారా నీరు అందించే రైతులు ఇప్పుడు డ్రిప్, స్ప్రింక్లర్లు ఉపయోగిస్తున్నారన్నారు. 20 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిని తీసుకొచ్చినప్పుడు అందరూ నమ్మలేదని, అయితే ఇప్పుడు ప్రతి వ్యవసాయ పొలంలో డ్రిప్పులు, స్ప్రింక్లర్లు కామన్‌గా మారిపోయాయన్నారు.

**అధికారంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి గాల్లో తిరిగారు.. మంత్రి సవిత**
అనంతపురం జిల్లాలోని ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చడమే కాకుండా, హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఇక్కడి రైతులకు సాగు, తాగునీరు అందించి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే నన్నారు. రైతులు నార వేసే దగ్గర నుంచి దిగుబడి తీసుకునే వరకు అన్ని సందర్భాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఇలాంటి ప్రదర్శనలు ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆమె అభిప్రాయ పడ్డారు.



**త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తాం.. కాల్వ శ్రీనివాసులు**
సాంప్రదాయ వ్యవసాయానికి ఆధునికత జోడిస్తూ.. సాగును సులభతరం చేయడమే కాకుండా రైతులకు మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభిప్రాయ పడ్డారు. రైతు బడి అగ్రి ఎక్స్ పో కార్యక్రమాన్ని నిర్వహించిన రాజేందర్‌రెడ్డిని ఆయన అభినందించారు. ఇటీవల ప్రభుత్వం హార్టికల్చర్ ఎన్ క్లీవ్ కార్యక్రమాన్ని నిర్వహించిందని, ఇలాంటి కార్యక్రమాల వల్ల రైతులకు ఎంతగానో ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఐదు ఎకరాలు ఉన్న రైతులకు మాత్రమే 90 శాతం సబ్సిడితోట డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందుతున్నాయని అయితే 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా 90 శాతం సబ్సిడి ఇవ్వాలన్న అంశంపై జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరూ కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలుస్తున్నట్లు ఆయన తెలిపారు.

# జూన్ 10లోగా హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు పూర్తి చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

**సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:**
హెచ్ ఎన్ ఎస్ ఎస్ మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు జూన్ నెల పదో తేదీ లోపు పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత ఇంజినీర్లు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాల్ ఛాంబర్ నందు హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇంజనీర్లతో, శ్రీ సత్య సాయి జిల్లా లో హంద్రనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువకు లైనింగ్ పనులు సంబంధించిన మ్యాపులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఎకరాకు మరియు చివర ఆయకట్టు ఉన్నంతవరకు నీళ్ల ఇవ్వాలని ఆదేశించారని. నీళ్ల ఇవ్వడానికి ఫేస్ 2 పనులు 260 కిలోమీటర్ నుండి 404 కిలోమీటర్ వరకు లైనింగ్ పనులు త్వరితగతి న పూర్తి చేయాలని ఇంజనీర్లు ఆదేశించారు. మడకశిర కాలువ పైన చెరువులన్నిటికీ నీరు అందజేయాలి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. జిల్లాలో లైనింగ్ పనులు పేస్ 2 నందు పనులు వేగవంతంగా జరగాలని ఇంజనీర్లు ఆదేశించారు. శ్రీ సత్య శ్రీ జిల్లాలో 260 కిలోమీటర్ల నుండి 404 కిలోమీటర్ల వరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలవ లైనింగ్ పనులు చేపడుతున్నామని ఇంజనీర్లు, సికేపల్లి, కొత్తచెరువు, పుట్టపర్తి, బుక్కపట్నం, ముదిగుబ్బ, తలుపుల, ఎన్ పి కుంట, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కదిరి, నల్లచెరువు, తనకల్లు, మడకశిర బ్రాంచ్ కెనాల్, హిందూపూర్, లేపాక్షి, చిలమత్తూర్, పరిగి, మడకశిర మండలాలలో పనులు చేపడుతున్నామని కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ఇ రాజ స్వరూప్ కుమార్ ,ఈ ఈ వెంకటేష్ శెట్టి, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు భారీ స్పందన...!

- ఉమ్మడి జిల్లాలో 4301 యూనిట్లకు 39,417 దరఖాస్తులు - శనివారంతో ముగిసిన ఇంటార్వ్యూలు



లబ్ధిదారుల ఎంపికకకు ఇంటార్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**
పేద బీసీ ప్రజలను ఆర్థికంగా ఆదుకోవాలనే మంచి ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలలకే బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేసింది. దరఖాస్తు గడువు ముగిసే నాటికి ఉమ్మడి జిల్లాలో 4301 యూనిట్లకు 39,417 దరఖాస్తు రావడాన్ని చూస్తే భారీ స్పందన ఉన్నట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లా బీసీ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది కార్పొరేషన్లకు కూటమి ప్రభుత్వం స్వయం ఉపాధి, జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుకు 4301 యూనిట్లను మంజూరు చేసింది. స్వయం ఉపాధి రుణాలకు రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలు రుణం మంజూరు చేస్తే అందుకు రూ.75 వేలు సబ్సిడీ వస్తుంది. అలాగే రూ.2 లక్షల నుండి రూ.3 లక్షల వరకు రుణం మంజూరు చేస్తే అందుకు రూ.ఒక లక్ష, 25 వేలు సబ్సిడీ వస్తుంది. అలాగే రూ.3 లక్షల నుండి రూ.5 లక్షల వరకు రుణం మంజూరు చేస్తే రూ.2 లక్షల సబ్సిడీ మంజూరు చేస్తుంది. అలాగే జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుకు రూ.8 లక్షలకు రూ.4 లక్షలు సబ్సిడీ మంజూరు చేస్తారు. ఆ విధంగా ప్రభుత్వం సబ్సిడీ రుణాలకు ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా బీసీ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణకు ఈనెల 15వ తేదీ వరకు గడువు ఇచ్చింది. దరఖాస్తు గడువు ముగిసే వాటికి 39,417 దరఖాస్తులు వచ్చాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 63 మండలాలు, మున్సిపాలిటీల్లో బీసీ కార్పొరేషన్‌లో 3155 యూనిట్లకు 32,625 దరఖాస్తులు, ఈబీసీ కార్పొరేషన్‌లో 188 యూనిట్లకు 788 దరఖాస్తులు, కమ్మ కార్పొరేషన్‌లో 107 యూనిట్లకు 660 దరఖాస్తులు, రెడ్డి కార్పొరేషన్‌లో 153 యూనిట్లకు 562 దరఖాస్తులు, వైశ్య కార్పొరేషన్‌లో 38 యూనిట్లకు 420 దరఖాస్తులు, బ్రాహ్మణ కార్పొరేషన్‌లో 25 యూనిట్లకు 118 దరఖాస్తులు, కాపు కార్పొరేషన్‌లో 689 యూనిట్లకు 4149 దరఖాస్తులు, మొత్తం4301 యూనిట్లకు 39,417 దరఖాస్తులు వచ్చాయి. క్షత్రియ కార్పొరేషన్‌లో అనంతపురం అర్బన్‌లో ఒక యూనిట్ మంజూరు చేయగా...ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. ఈ ప్రక్రియ బీసీ కార్పొరేషన్ ఎండీ ద్వారా వచ్చిన షెడ్యూల్ ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మండల పరిషత్, మునిసిపాలిటీ కార్యాలయాల్లో బ్యాంకర్లు, అధికారులు కలిసి ఇంటార్వ్యూలు నిర్వహించారు. అలాగే ఈనెల 23 నుండి 25వ తేదీ వరకు ఎంపీడీవో, కమీషనర్, బ్యాంకర్లు కలిసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. అలాగే ఈ నెల 26 నుంచి 28 వరకు ఎంపీడీవో, కమీషనర్ నుండి ఎంపికైన లబ్ధిదారుల జాబితాను బీసీ కార్పొరేషన్ ఈడీకి పంపిస్తారు. అలాగే మార్చి 3 నుండి 5 వరకు ఈడీ నుండి జాబితాను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తారు. అలాగే 6వ తేదీ నుండి 7 వరకు జిల్లా కలెక్టర్ల నుండి లబ్ధిదారుల జాబితా బీసీ కార్పొరేషన్ ఎండీకి వెళ్తుంది. అలాగే 8వ తేదీ నుండి 12 వరకు మంజూరు అయిన యూనిట్లకు ప్రభుత్వం సబ్సిడీ అమోంట్‌ను బ్యాంకులకు రిలీజ్ చేస్తుంది. ఆ తర్వాత 13 నుండి 16 వరకు బ్యాంకు అధికారులు లబ్ధిదారుల పేర్లతో డాక్యుమెంటేషన్ తయారు చేస్తారు. అలాగే 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు బ్యాంకు నుండి ఎంపికైన లబ్ధిదారుల ఖాతాల్లో సబ్సిడీ అమోంట్‌ను జమ చేస్తారు. అలాగే 21వ తేదీ నుండి 25 వరకు మండల, మునిసిపాలిటీల్లో రుణమేళా నిర్వహిస్తారు. ఏప్రిల్ 3 నుండి 10వ తేదీ వరకు రుణాలు పొందిన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. అలాగే 11వ తేదీ నుండి 20 వరకు రుణాలు పొందిన లబ్ధిదారులు యూనిట్లు ఏర్పాటు చేసుకున్నారా? లేదా? అని అధికారులు, బ్యాంకు అధికారులు పరిశీలిస్తారు. అక్కడికి ఈ ప్రక్రియ ముగుస్తుంది.

**ప్రశాంతంగా కొనసాగుతుంది బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రమణ్యం**



బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 4301 యూనిట్లకు 39,417 దరఖాస్తులు వచ్చాయి. శనివారంతో ఇంటార్వ్యూలు పూర్తి అయ్యాయి. మిగితా ప్రక్రియను ఎండీ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారంగా నిర్వహిస్తాము.

# దళారీ వ్యవస్థను రూపుమాపండి

- రైతుబడి అగ్రి షోలో మంత్రిని కోరిన జె.సి ప్రభాకర్‌రెడ్డి




కార్యక్రమంలో మాట్లాడుతున్న జె.సిప్రభాకర్‌రెడ్డి



పరిటాల శ్రీరామ్‌ను సన్మానిస్తున్న జె.సి

**తాడిపత్రి టౌన్. ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**
రాప్తాడు సమీపంలోని రైతు సోదరులకు మెరుగైన వ్యవసాయ విధానంపై అవగాహన కల్పించేందుకు శనివారం ఏర్పాటు చేసిన రైతు బడి అగ్రిషో సరికొత్త సమాచారంతో అతి పెద్ద వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సందర్శించారు. రైతు బడి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దళారీ వ్యవస్థను రూపుమాపాలని మంత్రి సవితమ్మతో పాటు మిగిలిన ఎమ్మెల్యేలను కోరారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలని, సాంకేతికతను అందిపుచ్చుకుని వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ రైతు సదస్సు ఘనంగా నిర్వహించినందుకు పరిటాల శ్రీరామ్‌ను జె.సి ప్రభాకర్‌రెడ్డి ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందచేశారు.

04ATP13_04ATP13.qxd 22-02-2025 PM 10:51 Page 1



## కొత్తచెరువు 30 పడకల ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే



మెడికల్ ఆఫీసర్‌తో ఆసుపత్రి పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న దృశ్యం.

**సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

కొత్తచెరువు మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి భవనాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పరిశీలించారు. నడుస్తున్న ఆస్పత్రి భవనాన్ని శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించి నిర్మాణ నాణ్యతలు పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణం ఎందుకు ఆలస్యంగా నడుస్తుందని కాంట్రాక్టర్ రాజశేఖర్తో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా ఆరా తీశారు . మిగిలిన పనులు త్వర తగితన పూర్తి చేసి బిల్డింగును స్వాధీనం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అదేవిధంగా అక్కడ ఆసుపత్రిలో గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో పైకప్పు అక్కడక్కడ శిథిలావస్థకు చేరుకుందని దీని వల్ల బిల్డింగ్ వర్షానికి కారుతోందని డాక్టర్ ఆశ్వర్త నారాయణ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆసుపత్రి లో నెలకొన్న సమస్యలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వైద్యాధికారుల కు ఆదేశించారు. ఆసుపత్రి చుట్టూ ప్రక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల టిడిపి నాయకులు ,వలిపి శ్రీనివాసులు ,సాలక్క గారి శ్రీనివాసులు, సామకోటి ఆదినారాయణ ,జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ ,మండల జనసేన అధ్యక్షుడు పూల శివప్రసాద్ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ లు శివ, రమేష్ రెడ్డి, మహిళ నాయకురాలు రాధమ్మ ,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి సన్నిధిలో జడ్జీలు

**డి.హిరేహాళ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

ప్రసిద్ధి చెందిన మురిడి ఆంజనేయస్వామి వారిని అనంతపురం అడీషనల్ డిస్టిక్ జడ్జి బి.సాదుబాబు, రాయదుర్గం సివిల్ జడ్జి రమ్యలు దర్శించుకుని స్వామి వారికి మొక్కులు చెల్లించారు. శనివారం ఆలయానికి చెరుకున్న ఇద్దరు జడ్జీలకు ఈవో నరసింహారెడ్డి, స్థానిక ఎంపీటీసీ గంగాధర మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికి అర్చకుల చేత ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ మాజీ ధర్మకర్త వెంకటరెడ్డి, కృష్ణారెడ్డిలు స్వామివారి ఆలయ ఆవరణలో ఆలయ సాంప్రదాయ ప్రకారం జడ్జీలను సన్మానించి నస్వామివారి చిత్రపటాలను అందజేశారు. రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో డి.హిరేహాళ్ పోలీసులు అశోక్ రెడ్డి తదితరులు బందోబస్తు నిర్వహించారు.



మురిడి ఆంజనేయస్వామిని దర్శించుకున్న జడ్జీలు

## ఘనంగా సూర్య విద్యానికేతన్ వార్షికోత్సవం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

**మడకశిర ఫిబ్రవరి 22 ప్రభాతవార్త;**

మండల పరిధిలోని బుళ్ళసముద్రం లో సూర్యవిద్యానికేతన్ 25వ వార్షికోత్సవాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ సూర్యవిద్యానికేతన్ లో విద్యార్థులు ప్రతి సంవత్సరం మంచి ఉత్తీర్ణత శాతం సాధిస్తున్నారని అన్నారు. అందరూ పల్లెల నుండి పట్నాలకు పోయి చదువులు అభ్యసిస్తారు కానీ పట్నం నుండి పల్లెలోని సూర్యవిద్యానికేతన్ లో విద్యను అభ్యసిస్తున్నారనంటే వారి బోధన ఎటువంటిదో మనకు అర్థమవుతుందని అన్నారు. సూర్యవిద్యానికేతన్ వ్యవస్థాపకులు మల్లికార్జునరెడ్డి కరసా ప్రెసిడెంట్ శ్రీమతి శిల్పా వార్లు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఎంతో నిష్ణాతులని అన్నారు. విద్యార్థులు పాటలతో, డ్యాన్సులతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం సూర్యవిద్యానికేతన్ వారు ఎమ్మెల్యే ఎంఎస్.రాజును, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్పలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంఛార్జులు, సర్పంచులు, జనసేన నాయకులు మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

## గుత్తిలో ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం



స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో వెలసిన చారిత్రాత్మక నేపథ్యం కలిగిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్టును ప్రత్యేకంగా బంగారు వెండి ఆభరణాలతో అలకరించారు. వేకువజామున శ్రీలక్ష్మీ, భూదేవి సమేత నరసింహస్వామి వారికి గంగస్నానం చేయించి తదుపరి అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం వేదపండితులు స్వామివారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. కున్నలపండువగా జరిగిన ఈ కళ్యాణోత్సవాన్ని వేలాది మంది భక్తులు తిలకించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు.

## గుత్తి షాదీఖానాలో ఘనంగా ఖురాన్ వార్షిక దినోత్సవ వేడుకలు

**గుత్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని నిజామీ షాదీఖానా ఆవరణలో శనివారం మద్రస ఏ ఇస్లామియ సుహ్రర్దియా, మసీద్ దే సుహ్రర్దియా వ్యవస్థాపకులు సయ్యద్అన్వర్‌పాషా హుసేనిసాహెబ్ ఆధ్వర్యంలో వార్షిక ఖురాన్ దినోత్సవం సందర్భంగా ఖురాన్ కంఠస్థం పూర్తయిన విద్యార్థులకు పట్టా ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్అన్వర్‌పాషా హుసేనిసాహెబ్ మాట్లాడుతూ ఖురాన్ కంఠస్థం చేసిన గుత్తికి చెందిన హాఫీజ్ సయ్యద్ ముహమ్మద్ ఖాజా ఖిజర్ హుసైన్, కల్లూరుకు చెందిన హాఫీజ్‌కె ముహమ్మద్‌వలీ విద్యార్థులకు పట్టా ప్రదానం చేశామన్నారు. హాజరైన వారికి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మద్రస ఏ ఇస్లామియా సుహ్రర్దియా అధ్యక్షులు సయ్యద్అప్జల్‌బాష, మసీద్ దే సుహ్రర్దియా ముతవల్లి సయ్యద్‌షా ఇషాక్ బాషా హుస్సేనీ, గౌస్ మహారవర్ది, ఉపాధ్యక్షులు కార్పెంటర్ రఫీ, కోశాధికారి హుసేన్‌బాష, ప్రధాన ఉపాధ్యాయులు హాఫీజ్ రఫీక్ నిజామి, పట్టణంలోని మసీదుల ముతవల్లీలు, హాఫీజ్, బుర్హానుద్దీన్, హాఫీజ్‌హుస్సేన్, హాఫీజ్‌నయాఫ్, హాఫీస్‌గౌస్, హాఫీజ్ సయ్యద్‌హంజా, మదరస కమిటీ సభ్యులు, సిబ్బంది. విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దృశ్యం

## సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన తీసుకరావడమే మా లక్ష్యం

### -జిల్లా ఎస్‌పి జగదీష్



జెండా ఊపి ప్రచార వాహనాలను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్‌పి జగదీష్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన తీసుకరావడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్‌పి జగదీష్ పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆటోలకు పోస్టర్లను అతికించి ఆటోల ర్యాలీని జిల్లా ఎస్‌పి స్థానిక ఆర్ట్స్ కళాశాల వద్ద శనివారం ప్రారంభించారు. ఆటోల ద్వారా గ్రామాలకు వెళ్లి సైబర్‌నేరాలపై ప్రజలకుఅవగాహన కల్పిస్తున్నామన్నారు. కేబుల్ ప్రసారాలు, హోర్డింగ్‌ల ద్వారా సైబర్ నేరాలపై చైతన్యం తీసుకొస్తున్నామ న్నారు. జిల్లా ప్రజలు సైబర్ నేరాగాళ్ల ఉచ్చులో పడకుండా అవగాహన తీసుకరావడమే తమ లక్ష్యమన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో టాంటాం ఆటోలు తిప్పి ఆడియో ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. లావాదేవీల విషయంలో ఎంత జాగ్రత్తగా వుంటామో ఆన్‌లైన్‌లో కూడా అంతకంటే జాగ్రత్తగా వుండాలన్నారు. డిజిటల్ అరెస్ట్, ఫేక్‌లోన్ యాప్స్, ఏపికె ఫైల్ లింక్స్, షేర్‌మార్కెట్ మోసాలు, కొరియర్ ఫ్రాడ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా వచ్చే వీడియోకాల్స్, ఆర్థిక నేరాలు, తదితర వాటి గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారిన పడిన వెంటనే సైబర్ క్రైం టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సైబర్ పోర్టల్ ఫిర్యాదు చేయాలని జిల్లాఎస్‌పి విజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో అనంతపురం డిఎస్‌పి వి.శ్రీనివాసరావు, సిఐలు షేక్‌జాకీర్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్‌యాదవ్, రఘుప్రసాద్, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్

### 350 గ్రాముల బంగారు ,బైక్ స్వాధీనం సిఐ రాఘవన్

**పెనుకొండ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



విలేకరుల సమావేశంలో పాల్గొన్న సిఐ రాఘవన్ ఎస్ఐలు వెంకటేశ్వర్లు రాజేష్ లు

పట్టణములో జరిగిన చోరీ కేసులో ముద్దాయిని అరెస్టు చేసి అతని నుండి 350 గ్రాముల బంగారం ఒక బైక్ బంగారు కరిగించే సామాగ్రి స్వాధీనపరచుకున్నట్లు సిఐ రాఘవన్ తెలిపారు. పట్టణంలోని పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణములోని ప్రధాన ఉపాధ్యాయులు నాగార్జున ఇంటిలో జనవరి నెల 20వ తేదీన చోరీ జరిగిందన్నారు. చోరీలో 470 గ్రాముల బంగారం ఆభరణాలు చోరీ జరిగిందన్నారు. అప్పట్లో కేసు నమోదు చేసుకోగా , సంబంధిత కేసులో బెంగళూరుకు చెందిన సోహైల్ ఖాన్ ఆలియాస్ షామీర్ ఖాన్ ను ఈనెల 13వ తేదీన కర్ణాటక రాష్ట్రంలోని జిల్లా కేంద్రమైన తుమకూరు పట్టణంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు. అయితే అప్పటిలో అతనిని పెనుగొండ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరపరిచి రిమోండ్ కు తరలించడం జరిగిందన్నారు. తదనంతరం మెజిస్ట్రేట్ వారి నుండి అనుమతితో మూడు రోజులపాటు పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించి ముద్దాయి నుండి 350 గ్రాములు బంగారం బైక్ ను, బంగారు కరిగించే పరికరాలను స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. ముద్దాయి చాకచక్యంగా దొంగలించిన ఆభరణాలను కరిగించి బిస్కెట్ గా మార్చి హైదరాబాదులో ఓ బంగారు దుకాణంలో విక్రయించాడన్నారు ముద్దాయించిన సమాచారం మేరకు హైదరాబాద్ వెళ్లి చోరీసొత్తును స్వాధీనంపరచుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ముద్దాయిని స్థానిక మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం హాజరపరచడం జరిగిందన్నారు. స్వాధీన పరుచుకున్న బంగారం 350 గ్రాములుకాగ , 250 గ్రాములు బంగారం పెనుకొండ కేసులోనిది, మిగిలిన 100 గ్రాములు కుప్పం కేసులోదిగా గుర్తించామన్నారు. ముద్దయిపై గతంలో తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో చాలాకేసులు నమోదు అయి ఉన్నాయి. ముద్దాయి అంతర్ రాష్ట్ర దొంగ, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్. గాఆయనతెలిపారు. ముద్దాయినిఅరెస్ట్ చేయడములో కీలకంగా వ్యవహరించిన పెనుకొండ సిఐ రాఘవన్ ఎస్సై వెంకటేశ్వర్లు, కియా ఇండస్ట్రియల్ ఏరియా ఎస్ఐ రాజేష్ సిసిఎస్ ఎస్ఐ రాము, హెడ్ కానిస్టేబుల్ ఆది నారాయణ, నాగరాజు, సుధాకర్‌లు పోలీసులు దస్తగిరి, రాము, ఆది లును పెనుకొండ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అభినందించి నట్లు ఆయన తెలిపారు

## మార్చి 9న జరిగే రథోత్సవానికి పటిష్ట చర్యలు చేపట్టాలి

### -సహాయ కమీషనర్ కె.రాణికు విన్నవించిన వీరశైవ సంక్షేమ సమాజం

**ఉరవకొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



మఠం సహాయ కమీషనర్ కె.రాణికు వినతిపత్రం అందిస్తున్న వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు

ఎంతో చరిత్ర కల్గిన గవిమఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 9న జరిగే బ్రహ్మ రథోత్సవానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని గవిమఠ సంస్థానం సహాయ కమీషనర్ కె.రాణిను వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు కోరారు. శనివారం స్థానిక గవిమఠ సంస్థానంలో సహాయ కమీషనర్‌కు ఈమేరకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని భక్తులకు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తూ, పారిశుద్ధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య శిబిరాలు కొనసాగించాలని, వీరశైవ ఆగమశాస్త్రం ప్రకారం జరుగు రథోత్సవ కార్యక్రమాల్లో వీరశైవులను సముచిత స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అన్నిశాఖల అధికారులను, స్వచ్ఛంధ సేవా సంస్థలను, గ్రామ పెద్దలను సమన్వయం చేసుకొంటూ వారి సలహాలు, సూచనలను పరిగణిలోకి తీసుకొని ఉత్సవాలను ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం నాయకులు ఆర్డీటీ మల్లికార్జున, దేశాయి గంగాధర్, అధ్యక్ష కార్యదర్శులు పాటిల్ నాగన్నగౌడ్, పాటిల్ నిరంజన్‌గౌడ్, సహాయ కార్యదర్శి చీకలగుర్కి బొజ్జప్ప, కోశాధికారి దేశాయి వీరేష్, మోపిడి చంద్ర, వెలిగొండ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌ను పరిశీలించిన సమగ్ర శిక్ష ఏపీసి దేవరాజు.

**కనగానపల్లి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



హాస్టల్ ను పరిశీలిస్తున్న ఏపీసి డా సి. దేవరాజు.

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్ ను శనివారం సమగ్రశిక్ష ఏ.పీ.సి డాక్టర్ సి.దేవరాజు హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఫుడ్ పాయిజన్ గల కారణాలను విద్యార్థునుల ఆరోగ్య విషయాలపై ఎంఈఓ అరుణమ్మను అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్టల్ ను తరచూ తనిఖీ చేయాలని ఎంఈఓ అరుణమ్మకు తెలిపారు. హాస్టల్ ను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని హాస్టల్ వార్డెన్ సరిత కు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## పుస్తకాలు మోసే వయస్సులో గర్భం దాల్చే పరిస్థితులు

### - బాల్య వివాహాలు నిర్మూలించడంలో అధికారులు విఫలం
### - సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆవేదన



సమావేశంలో మాట్లాడుతున్న ఏమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

పుస్తకాలు మోసే వయసులో బాలికలు గర్భం దాల్చడం శోచనీయమని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను అధ్యక్షుతన శనివారం నిర్వహించిన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడారు. సభ్యులు సమస్యలను ఎమ్మెల్యే ముందు ఏకరవు పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరం సమిష్టిగా పని చేద్దామన్నారు. గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్య ఎక్కడ రానీవ్వొద్దని పేర్కొన్నారు . గ్రామాల్లో విద్యుత్ త్రాగినీటి సమస్యలు ఉన్నాయని తనకు ప్రజల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నట్లు అధికారులు దృష్టికి తీసుకుపోయారు. ఇకపై అలాంటి వాటిపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదని అధికారులను హెచ్చరించారు. అదేవిధంగా ఓడి చెరువు మండలంలో బాల్య వివాహాలు,యుక్త వయసులోనే బాలికల గర్భం దాల్చడం వంటి విషయాల్లో ఈ మండలం ముందు ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితులు భవిష్యత్ లో రాకుండా ఐసిడిఎస్ ,వైద్య ఆరోగ్యశాఖ, స్థానిక పోలీస్ ,ప్రజాప్రతినిధులు అంగన్వాడి కార్యకర్తల సహకారంతో మహిళల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. ఇకపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకొని ఒక గ్రూపును ఏర్పాటు చేసుకొని బాల్య వివాహాల నిర్మూలనకు హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకురావాలని అందుకు వాట్సాప్ లో గ్రూపును ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఏవీ కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు సక్రమంగా తెలియడం లేదని ఇది చాలాదారుణ పరిస్థితి అని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఒక్క ప్రభుత్వ స్కీమును పేపర్ల ద్వారా కరపత్రాలు ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ముందుగా టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర,మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, తుమ్మల మహబూబ్ బాషా,రాజారెడ్డి, పీట్లా సుధాకర్,గొల్లపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, జౌళి బాబా, రామాంజనేయులు నాగేంద్ర, శ్రీనివాసులు, శంకర్ రెడ్డి,శివారెడ్డి,మల్లపల్లి ఓబుల్ రెడ్డి,నిజాం, సుధాకర్ లు ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి, సర్పంచులు రేణుకా బాయి, శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, తహాశీల్దార్ ఆనంతా ఆచారి, ఎంపీడీవో విల్సన్ రాబర్ట్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ దీపికా, హౌసింగ్ ఏఈ అరుణ్ కుమార్, వ్యవసాయ అధికారి ఇలియాజ్, విద్యుత్ ఏఈ సదాశివ, పంచాయతీరాజ్ జేఈ మదన్ కుమార్ రెడ్డి, వైద్యాధికారి భానుప్రకాష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ఉపయోగించుకోవాలి.. ఎమ్మెల్యే అమిలినేని

### మంత్రి సవితమ్మ, విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీతతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



వర్క్ షాప్ లో పాల్గొన్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

రాప్తాడు వద్ద రైతు బడి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అగ్రి షో కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చేనేత, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, పరిటాలసునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేఅమిలినేని సురేంద్రబాబు గారు మాట్లాడు తూ కళ్యాణదుర్గం ప్రాంతానికి సాగునీరు ఇవ్వగలి గితే ఇప్పుడున్న ఉద్యాన పంటలకు తోడు మరింత ఎక్కువగా పంటలు పండిస్తారని అన్నారు.. రైతులు కూడా ఇప్పుడున్న పద్ధతులతో పాటు ఆధునిక యాంత్రికరణ, వ్యవసాయంలో వస్తున్న మార్పులను గుర్తించుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. అంతే కాకుండా వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకుని పంటల సాగులో మెలుకువలు పాటించి ఎప్పటికప్పుడు మార్కెట్ కూడా అంచనా వేసుకుని పంటలు పెట్టుకుంటే ఆదాయం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, శాసనవేత్తలు పాల్గొన్నారు.

## సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు ప్రత్యేక నిధులు కేటాయించండి

**పుట్టపర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

ఈ ఏడాది నవంబర్లో జరగనున్న భగవాన్ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎనుములపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులు చిమిరాల సుధాకర్, సభ్యులు, మరియు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారిశతజయంతి ఉత్సవాలు ప్రారంభమైన ఈ తరుణం అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేక నిధులతో చేయవలసి ఉందన్నారు. అందులో భాగంగా ఎనుములపల్లి చెరువు కట్ట మరమ్మత్తుల నిమిత్తం కట్టకు రెండువైపుల రాతి కట్టడంతో విస్తరణ చేయాలని, ఈ చెరువుకు చిత్రావతి నది నుండి 5 కిలోమీటర్ల దూరం సప్లై చానల్ ఉండగా అనేక చోట్ల కాలువ మరమ్మత్తు చేయాల్సి ఉందన్నారు. ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సర్కిల్ నుండి బ్యూటిఫికేషన్ రోడ్డుకు ఇరువైపుల రాతి కట్టడం నిర్మించాలని, శిల్పారామంకు అనుసంధానంగా చెరువులో బోటింగ్ నిర్వహించాలన్నారు. కోడూరు నుండి ముదిగుబ్బ వరకు నాలుగువరుసలరోడ్డు నిర్మితమవుతున్నదని, రాయలవారిపల్లి ఫ్లై ఓవర్ నుండి ఎనుములపల్లి చెరువు మరువ వరకు ప్రస్తుతం వున్నరోడ్డును 1.3కిలోమీటర్లు విస్తరించేయాల్సిందిగా కోరారు. ఎనుములపల్లి, రాయలవారి, పల్లి రైతులు మరియు గ్రామ ప్రజల సౌకర్యార్థం ఫ్లై ఓవర్ ఇరువైపులా సర్వీసు రోడ్డు నిర్మించాలని, చెరువు కట్ట సుందరీకరణ భాగంగా పురపాలక శాఖ, నీటిపారుదలశాఖ, పర్యాటక శాఖా వారు సంయుక్తంగా ప్రత్యేక నిధులు కేటాయించి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు నవంబర్ నెల లోపుగా అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు త్వరిత గతిన పంపాలని కోరారు. ఎనుములపల్లి లో భక్తులు మరియు దాతల సహకారంతో దాదాపు 3.50 కోట్ల నిధులతో ఒక పవిత్ర పుణ్యక్షేత్రం హరిహర క్షేత్రం మరియు కళ్యాణ మండపం నిర్మించారని, ఇది ఒక పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుచున్నదన్నారు. చెరువు కాలువ ఈ పుణ్యక్షేత్రం ఎదురుగా వున్నది కనుక నీరు రోడ్డు పైకి వచ్చుచున్నదని, ఆచారి ఈశ్వరయ్య ఇంటి నుండి నాగల కట్ట వరకు ప్రొటెక్షన్ వాల్ దాదాపు 150 మీటర్లు నిర్మించాలన్నారు. నాగల కట్ట సమీపంలో శ్మశానానికి వెళ్ళు ప్రజలకు ఒక వంతెన చెరువు మరువ సమీపంలో నిర్మించవలసినదిగా కోరారు.

## డయల్ యువర్ డిపిఓ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన జిల్లా ఎస్పీ

**పుట్టపర్తి (కల్చరల్), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**




డయల్ యువర్ డిపో కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ వి.రత్న

జిల్లా లో పనిచేస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకునేందుకు "డయల్ యువర్ డిపిఒ" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వీ.రత్న ప్రవేశపెట్టారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ కార్యక్రమాన్ని మొదటిసారిగా జిల్లా ఎస్పీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి నెల రెండు రోజులపాటు ఈ కార్యక్రమం జరుతుందని, సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయం లో వారికి పెండింగ్ ఉన్న సమస్యలు గురించి ఫిర్యాదు చేయవచ్చున్నారు. సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదులకు 15 రోజుల లోపు పరిష్కారం చూపబడుతుందని పేర్కొన్నారు . సిబ్బంది జీత భత్యాలు, సరెండర్ లీవ్స్, ఈ ఎల్ ఎస్, మెడికల్ సెలవులు, హెచ్ ఆర్ ఏలు, ఇంక్రిమెంట్లు వంటి సమస్యలను " వాట్సాప్ మెసేజ్ ✓ ద్వారా కూడా పంపవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు ఎ ఓ సుజాత, సూపరిండెంట్లు సరస్వతి, మల్లికార్జున, సూర్యతేజ సిబ్బంది పాల్గొన్నారు.